క్లుప్తంగా

జగనన్నను ఆదరించండి



ఉద్యోగులతో మాట్లాడుతున్న నైరుతిరెడ్డి, మైమూన్

గుంతకల్లు: రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోసారి జగనన్నను ముఖ్యమంత్రి చేసుకుందామని మున్సిపల్ వైస్ చైర్పర్సన్లు నైరుతిరెడ్డి, మైమూన్ విజ్ఞప్తి చేశారు. స్థానిక డీజిల్ షెడ్లో శనివారం వారు ప్రచారం నిర్వహించారు. ప్రతి ఉద్యోగినీ కలసి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో చేకూరిన లబ్ధిని వివరించడంతోపాటు రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జగనన్నకు మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో రిటైర్డు ఉద్యోగులు పాటిల్ ప్రకాష్‌రెడ్డి, మస్తాన్‌వలి, వైఎస్సార్‌సీపీ నాయకుడు షాబుద్దీన్ పాల్గొన్నారు.

వైవీఆర్‌తోనే అభివృద్ధి



ఓటు అభ్యర్థిస్తున్న చైర్‌పర్సన్ భవాని, వీసీ మైమూన్, ఎమ్మెల్యే చిన్న కుమార్తె నిశితారెడ్డి

గుంతకల్లుటౌన్: గుంతకల్లు నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించిన ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డిని మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, వైస్ చైర్‌పర్సన్ మైమూన్, ఎమ్మెల్యే కుమార్తె నిశితారెడ్డి కోరారు. శనివారం సాయంత్రం పట్టణంలోని 36వ వార్డులో కౌన్సిలర్ కుమారి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే వైవీఆర్‌తో పాటు ఎంపీ అభ్యర్థి శంకర్ నారాయణను గెలిపించాలని వారు అభ్యర్థించారు. కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ నీలావతి, 36వ వార్డు పార్టీ నాయకులు వీరేష్, నౌషద్, బాషా, హనుమంతు, హరి, నాగార్జున, బ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.

అవ్వా పింఛన్ తీసుకున్నావా?



యాడికి మండలం చిక్కేపల్లెలో ప్రచారం చేస్తున్న కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి

తాడిపత్రిరూరల్/యాడికి: అవ్వా పింఛన్ తీసుకున్నావా? అంటూ వృద్ధురాలిని ఎమ్మెల్యే తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ఆరా తీశారు. ప్రచారంలో భాగంగా తాడిపత్రి పట్టణంలోని నందలపాడులో శనివారం ఆయన ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఓ వృద్ధురాలిని పింఛన్ గురించి ఆరా తీశారు. వలంటీర్లను తొలగించడం వల్ల ఇంటింటికీ పింఛన్ పంపిణీ జరగలేదని వృద్ధురాలికి వివరించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వలంటరీ వ్యవస్థను పునరుద్ధరించి ఇంటింటికీ పింఛన్‌ను పంపిణీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే ఆయన యాడికి మండలంలోని చిక్కేపల్లెలో ప్రచారం చేశారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌ను మళ్లీ సీఎం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచు నాగలక్ష్మమ్మ, జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, నాయకులు బాలా రమేష్ బాబు, భోగాతి బ్రహ్మానందరెడ్డి, జేసీ నారాయణ రెడ్డి, సాంబశివారెడ్డి, నాగార్జున రెడ్డి, రామకృష్ణారెడ్డి, అశోక్ రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, బాదుల్లా అదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

శింగనమల: ఎన్నికల్లో జగనన్న కోసం ప్రచారం చేయాలని నిర్ణయించుకున్నామని, అందుకు రాజీనామా చేస్తున్నట్లు గుమ్మేపల్లి వలంటీర్లు అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ వెంకటరమణకు వలంటీర్లు రమణారెడ్డి, మైసూరారెడ్డి, మునెప్ప, మహేష్‌లు రాజీనామా పత్రాలు అందజేశారు. టీడీపీ నాయకులు తమను భయపెడుతున్నారన్నారు. వలంటీర్ పోస్టులకు రాజీనామా చేసి ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, ఎంపీ అభ్యర్థి శంకర నారాయణ విజయానికి కృషి చేస్తామన్నారు.

వైఎస్సార్‌సీపీలోనే కొనసాగుతా..



రామాంజులరెడ్డితో మాట్లాడుతున్న ఆలూరు సాంబశివారెడ్డి

యల్లనూరు: ఊపిరి ఉన్నంత వరకూ వైఎస్సార్‌సీపీలోనే కొనసాగుతానని తిరుమలాపురం సర్పంచు అజ్జుగుట్టు రామాంజుల రెడ్డి అన్నారు. రెండురోజుల కిందట కొన్ని పత్రికల్లో ఆయన వైఎస్సార్‌సీపీని వీడి టీడీపీలో చేరుతున్నట్లు ప్రచారం సాగింది. శనివారం ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి వెళ్లి ఆయన ఇంటికి వెళ్లి భేటీ అయ్యారు. అనంతరం ఎన్నికల కార్యాచరణపై చర్చించారు.

జేసీకి భారీ షాక్

- సొంత మండలంలో పెద్దఎత్తున వైఎస్సార్‌సీపీలో చేరికలు



తాడిపత్రిలో పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే పెద్దారెడ్డి



యాడికిలో ముస్లింలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిరూరల్: జేసీ ప్రభాకర్‌రెడ్డికి సొంతమండలమైన పెద్దపప్పూరులో భారీ షాక్ తగిలింది. మండల కేంద్రంలోని రామకోటికి చెందిన దాదాపు 50 కుటుంబాలు శనివారం ఎమ్మెల్యే పెద్దారెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నాయి. మండల నాయకులు రామూర్తి, సీవీ రామన్ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో వారికి ఎమ్మెల్యే పెద్దారెడ్డి కండువాలు పార్టీలోకి అహ్వానించారు. సీఎం జగన్ సంక్షేమ పథకాలు నచ్చి వైఎస్సార్ సీపీలో చేరామని రామాంజులరెడ్డి, రామకోటి శివారెడ్డి, శివశంకర్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, జయదేవ రెడ్డి, నాగరాజు, సుదర్శన్, నాగేంద్ర, బాబావలిలు తెలిపారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి అండగా ఉంటామన్నారు. మండలంలో జేసీకి మద్దతిచ్చిన వారందరూ అసంతృప్తితో ఉన్నారన్నారు. త్వరలో మరికొందరు పార్టీలో చేరతారని, జేసీ సొంత మండలం ఖాళీ కానుందన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి చేరిన ముస్లింలు

యాడికి: మండల కేంద్రంలోని 7వ వార్డు కుంట వీధికి చెందిన 100 టీడీపీ కుటుంబాలు శనివారం జెడ్పీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకులు బాలా రమేష్ బాబు, భోగాతి బ్రహ్మానందరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పేరం స్వర్ణలత ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. మండల కేంద్రంలోని కుంటవీధిలో ఉన్న కోమటి బజార్‌లోని ముస్లింల ఇంటి వద్దకు ఎమ్మెల్యే వెళ్లి కండువాలు కప్పి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల నియోజక వర్గంలోని అన్ని మండలాల నుంచి పార్టీలో చేరికలు బాగా పెరిగాయన్నారు. నియోజక వర్గంలో మరోసారి వైఎస్సార్ సీపీ జెండా ఎగురడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న పథకాలకు ఆకర్షితులమై, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నియోజక వర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి వైఎస్సార్‌సీపీలో చేరామని మహబూబ్‌బాషా, పీర్‌బాబ, నబీరసూల్, ఖాజామోదీన్, దాదుబాషా, సిఖిందర్, మౌలాలి, రసూల్, జిలాన్, ఇబ్రహీంతో పాటు మరో 90 కుటుంబాలకు చెందిన ముస్లింలు అన్నారు. వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే సంక్షేమం



మహిళను ఓటు అడుగుతున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి

తాడిపత్రిరూరల్: వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే పెద్దారెడ్డి అన్నారు. పట్టణంలోని సీపీఐ కాలనీలో శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని కోరారు. టీడీపీ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. వైఎస్సార్‌సీపీకి ఓటు వేయడం వల్ల మరిన్ని సంక్షేమ పథకాలు అమలవుతామన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్‌రెడ్డి రాష్ట్ర కార్యదర్శి పేరం స్వర్ణలత, నాయకులు సూర్య, బాబయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



వృద్ధుడికి సంక్షేమ పథకాలను వివరిస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

ప్రజా సంక్షేమమే సీఎం లక్ష్యం

పెద్దవడుగూరు: ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కుమారుడు సాయిప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని క్రిష్టిపాడు గ్రామ రోడ్డు ప్రక్కన ఉన్న కాలనీ, రాఘవేంద్ర కాలనీ, సున్నంబట్టీ కాలనీల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ప్రజలు మరోసారి వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు గూడూరు సూర్యనారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాశం రంగస్వామి, జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు చితంబరరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఎద్దుల శరభారెడ్డి, జిల్లా కార్యదర్శి శేషారెడ్డి, అనంతపురం పార్లమెంట్ విభాగం ప్రధాన కార్యదర్శి రామచంద్రారెడ్డి, తాడిపత్రి మార్కెట్‌యార్డు చైర్మన్ హరినాథరెడ్డి, వైస్ ఎంపీపీ హరినాథరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ వేణుగోపాల్, క్రిష్టిపాడు మల్లేశ్వరరెడ్డి, బాషా, మంజునాథరెడ్డి, మోహన్, సర్పంచ్ శివకృష్ణ, కమలాకర్‌రెడ్డి, రంగ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం



కాలాపురం ప్రజలతో ముఖాముఖి మాట్లాడుతున్న గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

- ఎమ్మెల్యే వైవీఆర్

పామిడి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం సాధ్యమని గుంతకల్లు ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి అన్నారు. శనివారం ఆయన మండలంలోని కాలాపురం, దేవరపల్లి, ఓబుళాపురం, ఖాదర్ పేట, అనుంపల్లి, కట్టకిందపల్లి గ్రామాల్లో ముమ్మరంగా పర్యటించారు. ఈసందర్భంగా ఆయన ఆయా గ్రామాల ప్రజలతో సమావేశమై ముఖాముఖిగా మాట్లాడారు. ముఖాముఖి కార్యక్రమాల్లో ప్రజల నుంచి వస్తున్న స్పందన, ప్రతి గ్రామంలోనూ పలువురు పార్టీలో చేరుతుండడం హర్షణీయమన్నారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించడంతోపాటు జగన్‌ను మరోసారి సీఎంగా ఆశీర్వదించాలన్నారు. జన నీరాజనాలతో సీఎం జగన్ బస్సుయాత్రకు వస్తున్న ఆదరణతో చంద్రబాబు అండ్‌కో పార్టీలకు గెలుపుపై ధీమా లేకుండా పోయిందన్నారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, ఎల్లో మీడియ, టీడీపీ కోవర్టు, ఎన్నికల మాజీ కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుటిలయత్నంతో పింఛన్‌దారుల జీవితంలో విషాదాలు నింపారన్నారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ అంటేనే సొంతపార్టీతోపాటు ప్రజల్లో చీదరింపులు అధికమయ్యారన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం జగన్‌తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కలూరు దిలీప్ రెడ్డి, మండల ఇన్‌చార్జ్ సీబీ జానకిరామిరెడ్డి, పట్టణ, రూరల్ కన్వీనర్లు జోజోడే కుమార్, కే నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ నక్కా సౌభాగ్య, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూదన్‌రెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవ రెడ్డి, సర్పంచ్‌లు వై.సూర్యనారాయణ, సుశీలమ్మ, నారాయణస్వామి పాల్గొన్నారు.

ఎనిమిది కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

కాలాపురంలో ఎమ్మెల్యే వైవీఆర్ సమక్షంలో ఎనిమిది కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. శివయ్య, సుంకిరెడ్డి, భంభం మహేష్, నరసింహుడు ఆధ్వర్యంలో ఎనిమిది యాదవ కుటుంబాలు ఎమ్మెల్యే వైవీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం జగన్ సంక్షేమపాలనకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.

వీరా ఎన్నికల ప్రచారంలో ఫుల్ జోష్





రేకులకుంటలో ఓటు అడుగుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు. (ఇన్‌సెట్‌లో) పల్లె నిద్ర కార్యక్రమంలో మాట్లాడుతున్న వీరాంజనేయులు

బుక్కరాయసముద్రం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు ఫుల్ జోష్‌తో ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. శనివారం మండలంలోని అమ్మవారిపేట, రేకులకుంట, గాంధీ నగర్ కాలనీల్లో 'మన ఊరికి మన వీరా' కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రచారం నిర్వహించారు. ముందుగా అమ్మవారి పేటలో ఉదయం 7.30 గంటలకు ప్రచారం ప్రారంభించారు. గ్రామాల్లోకి ఎమ్మెల్యే అభ్యర్థి రావడంతో గ్రామస్తులు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఆయన ఇంటింటికీ వెళ్లి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలతో మళ్లీ అధికారం చేపట్టబోతున్నామన్నారు. కులమతాలు, వర్గాలు, పార్టీలకు అతీతంగా ఇంటింటికీ జగనన్న పథకాలు అందాయన్నారు. అభివృద్ధి జరగలేదని టీడీపీ నాయకులు వైఎస్సార్ సీపీపై బురద జల్లడం సరికాదన్నారు. అలాగే శింగనమల నియోజక వర్గంలో ఎన్నడూ లేని విధంగా ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆధ్వర్యంలో అభివృద్ధి జరిగిందన్నారు. నియోజక వర్గ ప్రజలకు సాగునీటి కోసం ఎమ్మెల్యే ఎంతో కృషి చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అలాగే సీఎం వైఎస్ జగన్‌ను మళ్లీ సీఎం చేసుకోవాలన్నారు.

వైఎస్సార్‌సీపీలో 10 కుటుంబాల చేరిక

రేకులకుంట గ్రామంలో టీడీపీకి చెందిన 10 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. టీడీపీ యువజన నాయకుడు నాగప్ప తదితరులకు వీరాంజినేయులు వైఎస్సార్‌సీపీ కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భాస్కర్, పార్టీ మండల కన్వీనర్ అంకే నరేష్, వైఎస్సార్ సీపీ నాయకులు ఆలూరి రమణారెడ్డి, వైస్ ఎంపీపీ జయలక్ష్మి, జెడ్పీ మాజీ సభ్యుడు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచులు నరసమ్మ, పార్వతి, శ్రీనివాసరెడ్డి, సుధాకర్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి, నాయకులు రాధా మనోహర్‌రెడ్డి, నాగలింగారెడ్డి, సాకే నారాయణస్వామి, పూల నారాయణస్వామి, ముత్యాల శీన, సాకే లక్ష్మీనారాయణ, కాటమయ్య, రంగనాథ్, సుబ్బరాయుడు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

రేకులకుంటలో వీరా పల్లెనిద్ర

మండలంలోని రేకులకుంట గ్రామంలో శనివారం రాత్రి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజినేయులు పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడారు.

బాధ్యతగా విధులు నిర్వర్తించాలి





కలెక్టర్ వినోద్ కుమార్‌కు మొక్క అందజేస్తున్న గుంతకల్లు, తాడిపత్రి ఆర్‌ఓలు శ్రీనివాసులురెడ్డి, రాంభూపాల్ రెడ్డి

అనంతపురం అర్బన్: జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.వినోద్ కుమార్‌ను నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు శనివారం ఆయన చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు గుంతకల్లు ఆర్‌ఓ వి.శ్రీనివాసులురెడ్డి, రాయదుర్గం ఆర్‌ఓ కరుణ కుమారి, తాడిపత్రి ఆర్‌ఓ రాంభూపాల్ రెడ్డి పూలమొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. విమర్శలకు తావివ్వకుండా ఎన్నికల విధులు జాగ్రత్తగా నిర్వర్తించాలని ఆర్‌ఓలకు సూచించారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన దళిత కుటుంబాలు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న క్రిస్టియన్ మైనారిటీ జనరల్ సెక్రటరీ జాన్సన్

యాడికి: మండల కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో ఉన్న ఇన్నయ్య హోటల్ వద్ద శనివారం జిల్లా మైనార్టీ జనరల్ సెక్రటరీ జాన్సన్ ఆధ్వర్యంలో మండలంలోని 16 గ్రామాలకు చెందిన పోతుల శేఖర్, ఇన్నయ్య, నాగరాజు, చిన్న రాముడు, కేశవ, రామాంజనేయులు, రాజు, హరేరామ్, రామకృష్ణ , కిట్టు, పవన్, సూరి, మస్తాన్‌తో పాటు మరో 27 దళిత కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి జాన్సన్ వైఎస్సార్‌సీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. జాన్సన్ మాట్లాడుతూ దళితుల అభివృద్ధి వైఎస్సార్‌సీతోనే సాధ్యమని, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి సీఎం చేసుకుందామన్నారు. సీఎం జగనన్న నవరత్నాల పథకాలు, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి చేపడుతున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరామని, వైఎస్సార్‌సీపీ గెలుపే ధ్యేయంగా పని చేస్తామని పార్టీలో చేరిన వారు అన్నారు. కార్య క్రమంలో సోలేమాన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్ల స్వాధీనం

తాడిపత్రి అర్బన్: అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి నుంచి 60 మద్యం బాటిళ్లను సెబ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వివిధ ప్రాంతాల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారన్న సమాచారం అందుకున్న సెబ్ అధికారి ఫణీంద్ర తన సిబ్బందితో కలసి శనివారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పట్టణంలోని పుట్లూరు రోడ్డులోని బైపాస్‌లో పోరాట కాలనీకి చెందిన ఓబులేసు అనే వ్యక్తిని అదుపులోని తీసుకుని, అతడి నుంచి 45 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే పుట్లూరు మండలం గాండ్లపాడు గ్రామానికి వెళ్లే మలుపు వద్ద యల్లనూరు మండలం చిలమకూరు గ్రామానికి చెందిన లింగమయ్య అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని, అతడి నుంచి 15 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసినట్లు సెబ్ అధికారి తెలిపారు.

సంక్షిప్త వార్తలు

వైఎస్సార్‌సీపీ నాయకుల ప్రచారం

గుత్తి: మున్సిపాలిటీ పరిధిలోని చెట్నేపల్లిలో శనివారం వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు శ్రీనివాసరెడ్డి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మంజునాథ్ రెడ్డి, పట్టణ కన్వీనర్ పీరా, కౌన్సిలర్లు గద్దల రూతమ్మ, వాల్మీకి శివ, ఫరూక్, వరదరాజులు, కేవీ రమణ, నరేష్, వార్డు ఇన్‌చార్జ్‌లు గద్దల నాగేంద్ర, జగదీష్ తదితరులు ఇంటింటికీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. గుంతకల్లు ఎమ్మెల్యే అభ్యర్థిగా వై.వెంకటరామి రెడ్డి, అనంతపురం ఎంపీ అభ్యర్థిగా శంకర నారాయణను గెలిపించాలని కోరారు. జిల్లా నాయకులు మధుసూదన్‌రెడ్డి, గురు ప్రసాద్ యాదవ్, బేడల వెంకటరాముడు, జిల్లా ఉపాధ్యక్షులు సీవీ రంగారెడ్డి, వీరాంజనేయులు, జిల్లా మైనార్టీ కార్యదర్శి కటిక ఖురేషి అన్వర్, నాయకులు షఫి, డిష్ అన్వర్, రవూఫ్, రమేష్‌రెడ్డి, చెన్నాజీ, విశ్వనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ

గుత్తి: పట్టణంలోని కర్నూలు రోడ్డులో ఉన్న కేజీఎస్ మసీదులో శనివారం ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు సుంకం రఫి, జిలాన్, నజీర్ మొత్తం 250 మంది పేద మహిళలకు రంజాన్ తోఫా(నిత్యావసర సరుకులు) పంపిణీ చేశారు. సొసైటీ గౌరవాధ్యక్షులు అబూ బకర్, మైనుద్దీన్, అన్వర్ సాబ్ , ఉమర్, ప్రజా వైద్య శాల ఇస్మాయిల్, రఫీ, హుస్సేన్ పీరా, వలి సాబ్, చెన్నాజీ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

పామిడి: స్థానిక నాగిరెడ్డికాలనీ బీసీసీ రోడ్డుపై ఆ కాలనీ భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం సీఐ రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో భవ నిర్మాణ కార్మికులు, బేల్దార్లు అల్లాబకాష్, సుధాకర్, బాబా, దూద్‌వలి, రాము, సుదర్శన్, రమణ, జాఫర్, షెక్షావలి తదితరులు పాల్గొన్నారు. ఖాన్, ముస్లిమ్ మత పెద్దలు, ముతవల్లిలు పాల్గొన్నారు.

ఘనంగా సతామి వేడుకలు

గుత్తి రూరల్: రంజాన్ మాసంలో ముస్లింలు అత్యంత పవిత్రంగా నిర్వహించే సతామి (లైలతుల్ ఖద్ర్) వేడుకలు శనివారం రాత్రి వైభవంగా చేసుకున్నారు. గుత్తి, గుత్తి ఆర్ఎస్‌తో పాటు కొత్తపేట, ఊటకల్లు, బసినేపల్లి, పెద్దొడ్డి, అబ్బేదొడ్డి గ్రామాల్లో మసీదులను విద్యుత్ దీపాలు, పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. సతామి రోజు రాత్రి పవిత్ర ఖురాన్ అవతరించిందని, ఈ రాత్రి జాగారం చేస్తే వెయ్యి నెలల పాటు చేసే ఆరాధనలతో సమానం అని ఇమామ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లింలు రాత్రంగా నమాజులు చదివి అల్లాకు ఇబాదత్ చేశారు.

ఎండకు జాగ్రత్తలు పాటించాలి

గార్లదిన్నె: ప్రజలు ఎండ తీవ్రతకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని ఆరోగ్య విస్తరణ అధి కారి నాగేశ్వరయ్య సూచించారు. శనివారం మండలంలోని సంజీవపురం,ఎగువ పల్లి, కేశవాపురం, మర్తాడు, కోటంక గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ఆధ్వర్యంలో ఎండ తీవ్రతపై గ్రామంలో ర్యాలీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ లోకనాథ్, పీహెచ్ఎన్ అరుణ, కృష్ణ మోహన్, గాయత్రి, ఏఎన్ఎంలు, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

స్ప్రింక్లర్ పైపులకు నిప్పు

పెద్దవడుగూరు: మండలంలోని జి.వెంకటాంపల్లిలో రైతు సంజీవరెడ్డి కి చెందిన 16 స్ప్రింక్లర్ పైపులకు శనివారం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. దీంతో రూ.30 వేల దాకా నష్టం వాటిల్లిందని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

వాహనాల తనిఖీ

పెద్దపప్పూరు: మండలంలోని చీమలవాగుపల్లి, ముచ్చుకోట హైవేలతో పాటు ప్రధాన కూడళ్లలో శనివారం పోలీసులు వాహనాల తనిఖీ చేశారు తనిఖీల్లో డబ్బు, మద్యం పట్టుబడితే ఎంతటివారైనా సరే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శరత్ చంద్ర హెచ్చరించారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

తాడిపత్రి అర్బన్: మండలంలోని చిన్నపొలమడ గ్రామ సమీపంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఓ ట్రాక్టర్‌ను శనివారం సెబ్ అధికారులు సీజ్ చేసి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు నిమిత్తం ట్రాక్టర్‌ను, డ్రైవర్‌ను రూరల్ అప్‌గ్రేడ్ పోలీసులకు అప్పగించారు.

విద్యార్థులకు ఉద్యోగావకాశం

గుంతకల్లుటౌన్: స్థానిక ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జవహర్ నాలెడ్జి సెంటర్ (జేకేసీ) ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జాబ్‌డ్రైవ్ ద్వారా ఏడుగురు కెమిస్ట్రీ విద్యార్థులకు ఉద్యోగవకాశాలు లభించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మయ్య తెలిపారు. నవభారత్ ఫ్యూజ్ కో లిమిటెడ్ జీఎం రఘుపతి నిర్వహించిన ఇంటర్వ్యూల్లో 27 మంది పాల్గొనగా.. అందులో ప్రతిభ కనబరిచిన ఏడుగురు ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. జేకేసీ కోఆర్డినేటర్ డాక్టర్ నాగరాజు, మెంటర్ పుల్లయ్య, కెమిస్ట్రీ లెక్చరర్ కృపేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పక్కదారి పడితే చర్యలు

గుత్తి రూరల్: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందాల్సిన పౌష్టికాహారం పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీడీపీఓ ఢిల్లీశ్వరి హెచ్చరించారు. శనివారం మండలంలోని కొత్తపేట గ్రామంలో ఉన్న కోడిగుడ్ల స్టాక్ పాయింట్‌ను సీడీపీఓ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గుడ్ల సైజు, బరువు తనిఖీ చేశారు. గుత్తి ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు సమయానికి కోడిగుడ్లను చేర్చాలన్నారు. గొడౌన్‌ను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పుష్పవతి, నాగేశ్వరి, షాహిదా, గౌరి పాల్గొన్నారు.

వృద్ధురాలి ఆత్మహత్యాయత్నం

గుంతకల్లు రూరల్/ గుత్తి రూరల్: మండలంలోని కొంగనపల్లిలో వృద్ధురాలు వెంకటలక్ష్మి శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబసభ్యులు వివరాల మేరకు గ్రామానికి వెంకటలక్ష్మి కొన్ని రోజులుగా కుటుంబసమస్యలతో సతమతమవుతోంది. ఈ క్రమంలో మనస్థాపం చెందిన ఆమె ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అపస్మారక స్థితిలో పడి ఉన్న ఆమెను కుటుంబసభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ఆమెను అనంతపురానికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

గుంతకల్లు రూరల్/యల్లనూరు: ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలని రూరల్ డీఎస్పీ శివ భాస్కర్ రెడ్డి సూచించారు. మండలంలోని నల్లదాసరపల్లి గ్రామంలో శనివారం గుంతకల్లు సబ్ డివిజన్ స్పెషల్ పార్టీ ఫోర్స్‌తో కలసి ఆయన కవాతు నిర్వహించారు. రూరల్ సీఐ మహేశ్వరరెడ్డి, ఎస్ఐ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే యల్లనూరు మండలంలోని దంతలపల్లి, కల్లూరు, చింతకాయమంద, బుక్కాపురం, కూచివారిపల్లి గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పుట్లూరు సీఐ సుబ్రహ్మణ్యం, ఎస్ఐ గిరిబాబు, ఏఎస్ఐ సంపత్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

శింగనమల: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు సీఐ శ్రీధర్ తెలిపారు. శనివారం శింగనమల మండలం శివపురం, సి.బండమీదపల్లి, పోతురాజుకాల్వ, పెరవలి గ్రామాల్లో బీఎస్ఎఫ్ డీఎస్పీ ధర్మేంద్ర సింగ్ సిబ్బందితో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ చితంబరం, సిబ్బంది పాల్గొన్నారు.